ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక
RNI No.APTEL/2011/38267
సంపుటి : 16 సంచిక : 013 శుక్రవారం 17-07-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

# పేదింటి స్వంత ఇంటి కళ ఇందిరమ్మ రాజ్యంతోనే సాకారం..

## నా రాజకీయ జీవితంలో గొప్ప సంతృప్తి ఇచ్చిన పని దేవాదుల ప్రాజెక్టు..

### మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘణపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా రిజర్వాయర్లు నింపి ఉమ్మడి జిల్లా ప్రజలకు, రైతులకు త్రాగు నీరు, సాగు నీరు అందించేందుకు శాయ శక్తుల కృషి చేస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారం భోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా 92లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభో త్సవంతో పాటు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పేద ప్రజల స్వంత ఇంటి కళను సాకారం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా రెండేళ్లలోనే 35 వేల కోట్లతో 7లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు..

డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అంటూ ఎన్నో గొప్పలు చెప్పిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంత పెద్ద ధర్మ సాగర్ మేజర్ గ్రామ పంచాయతీలో ఒక్క ఇల్లు అయినా ఇచ్చిందా అని ప్రజలను అడిగారు.

కానీ నేను ఎమ్మెల్యే అయిన ఈ రెండున్నర ఏళ్లలో 2 కోట్ల అభివృద్ధి పనులు చేశానని, ఇవాళ ఒక్క రోజే 92లక్షల పనుల ప్రారంభోత్సవం చేసుకున్నామని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు మండల కార్యాల యాల సముదాయం, జూనియ ర్ కళాశాల, ధర్మసాగర్ రిజర్వా యర్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.

దేశ వ్యాప్తంగా ఎల్ నీనో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ఎలాంటి పరిస్థితుల్లో దేవాదుల పథకం ఉమ్మడి వరంగల్ జిల్లా సాగు నీరు, త్రాగు నీటికి పెద్దదిక్కుగా నిలుస్తుందని అన్నారు. నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తి కలిగించిన పని దేవాదుల ప్రాజెక్ట్ అని అన్నారు. దేవాదు ల ఎత్తిపోతల పథకం మొదటి దశలో ధర్మసాగర్ రిజర్వాయర్ లోకే గోదావరి జలాలు చేరుతా యాని తెలిపారు. ఇక్కడి నుండే స్టేషన్ ఘనపూర్, నవాబ్ పేట, అశ్వరావుపల్లి, గండి రామారం, చిటకోడూరు, బొమ్మకూరు రిజర్వాయర్లకు కూడా నీటిని పంపింగ్ చేయడం జరుగుతుందని చెప్పారు. దేవాదులలోని 10పంపులను 100 రోజులు నిరంతరాయంగా నడిపించి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల కు, రైతులకు సాగు నీరు, త్రాగు నీరు అందించ డానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని వెల్లడించారు.

# ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా బిఎల్ఏలు బాధ్యత తీసుకోవాలి..

## వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

సత్యం గార్డెన్స్ నందు వర్ధన్న పేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట మండలం, మున్సి పాలిటీ మరియు ఐనవోలు మండల బి ఎల్ ఎ, సభ్యత్వ నమోదు మరియు సోషల్ మీడియా కార్యకర్తలతో సర్ కార్యక్రమంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో వర్ధన్న పేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొని, మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ కార్యక్ర మంలో ఎన్యూమరేషన్ ఫామ్స్ పూర్తి చేయడంలో ఓటర్లకు అందుబాటులో ఉండాలని బీఎల్ఏ లకు సూచించారు, క్షేత్ర స్థాయిలో ఉంటూ ఓటర్లను కలిసి వారి సాయం అందిం చాలని అన్నారు, వీలైనంత తొందరగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేసి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా బి ఎల్ ఎ లు భాధ్యత తీసుకోవాలని అన్నారు, సర్ ప్రక్రియను సమర్ధంగా ముందుకు తీసు కెళ్లాలని, బూత్ స్థాయి బి ఎల్ ఏ ల సమన్వయాన్ని బలోపే తం చేయాలని,బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి అని వారు పిలుపు నిచ్చారు..

బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రతి బూత్ కు ఇద్దరు బిఎల్ఏ లను కేటాయించడం జరిగిందని వారు సమర్ధవం తంగా సర్ మరియు డిజిటల్ సభ్యత్వ నమోదు ప్రక్రియను బి ఎల్ వో లా, వెంట ఉండి ఓటరు జాబితా పక్రియను సమర్ధవంతంగా పునరుద్ధిం చాలని సూచించారు, ఓటర్లకు ఉన్న సందేహాలు, సమాచారా న్ని ఆన్‌లైన్, ప్రింట్ ఓటర్ లిస్టల ద్వారా ఓటర్లకు అందించాలని వివరించారు,

ఇప్పటి వరకు వర్ధన్నపేట మండలం, మున్సి పాలిటీ మరియు ఐనవోలు మండలం లోని అన్ని గ్రామాల పరిధిలో ఉన్న బూత్ లెవల్ ఏజెంట్ల నుంచి సర్ పై పూర్తి సమాచా రాన్ని అడిగి తెలుసుకున్నా రు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజక వర్గ సర్, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ మసూద్ , మాజీ జడ్పీ వైస్ గజ్జల శ్రీరాములు, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తుల్ల కుమార్, తంపుల మోహన్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు గోధుమల మధు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందర్రావు, మాజీ ఐనవోలు గుడి చైర్మన్ మజ్జిగ జైపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జు సంపత్ రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ గోపాల్ రావు, కౌన్సిలర్స్ సీల్వేరు కుమారస్వామి, సురేష్, మాజీ సర్పంచ్ సురేష్, సుధాకర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహిళలే సమాజానికి దిక్సూచి

## ప్రజాధర్బార్ పుస్తకాన్ని ఆవిష్కరించిన రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య..



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

రాష్ట్ర, దేశ అభివృద్ధి మహిళల చేతుల్లోనే ఉందని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అన్నారు. హైదరాబాద్ విద్యానగర్ లోని కృష్ణయ్య కార్యాలయంలో గురువారం జగిత్యాల కు చెందిన సామాజిక సేవకురాలు,రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ దాసరి రజిని తదితరులు కలిసి గురువారం కృష్ణయ్య రచించిన "ప్రజాధర్బార్" పుస్తకావిష్కరణలో పాల్గొని ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ "మహిళలు ఈ సమాజానికి దిక్సూచిలా ఉండాలన్నారు. మహిళలు ముందుండి సమాజాన్ని చైతన్యపరుస్తూ, నిరంతరం పోరాటం చేస్తేనే రాష్ట్రం, దేశం అత్యంత వేగవంతంగా అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన పిలుపునిచ్చారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం మహిళలు ముందుండి పోరాడాలని కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. "మహిళా శక్తి లేనిదే సమాజ ప్రగతి సాధ్యం కాదనీ, బీసీ సంక్షేమం, సామాజిక న్యాయం కోసం మహిళలు నాయకత్వం వహిస్తే దేశం వేగంగా ముందుకు వెళ్తుందని కృష్ణయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రచయిత, దర్శకుడు అశోక్ కుమార్, సంఘ సేవకురాలు వెంకట్ శోభ,గాయకులు వినయ్,నటుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే సాకారం కానున్న బంగారం కల

## రామగిరి బంగారు గనుల్లో మైనింగ్ కు త్వరలోనే ఆక్షన్

### స్పష్టమైన ప్రకటన చేసిన మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

(ప్రత్యక్ష సాక్షి బ్యూరో అనంతపురం)

రాష్ట్రంలో జొన్నగిరికి మించిన మరో గోల్డ్ మైన్ అందుబాటులోకి రానుందని మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలంలో మూత పడ్డ భరత్ గోల్డ్ మైన్ యూనిట్ ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఇతర జిల్లా టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. బంగారం గనులున్న ప్రాంతాన్ని మొత్తం వారు పరిశీలించారు. అలాగే గతంలో అక్కడ పని చేసిన కార్మికులు, స్థానికులతో మంత్రి, ఎమ్మెల్యే సునీత మాట్లాడారు. అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించి ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర గార్ల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమై మినిట్స్ పుస్తకంలో సంతకాలు చేశారు. బంగారు గనుల్లో పనిచేసిన వారితో అర్జీలు స్వీకరించారు. ఆ తర్వాత పంచాయతీరాజ్ శాఖ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు.

**మా ప్రాంత కల ఇది.. పరిటాల సునీత..** ముందుగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బంగారం మైనింగ్ చేస్తున్న సమయంలో ఎంతో మందికి ఉపాధి ఉండేదన్నారు. పరిటాల రవీంద్ర కార్మిక సంఘం నాయకునిగా కూడా పని చేశారని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో మైనింగ్ మూసివేసినప్పటి నుంచి వారికి ఉపాధి కరవైందన్నారు. అంతే కాకుండా విలువైన ఖనిజాన్ని గత వైసీపీ ప్రభుత్వంలో ఇక్కడి నుంచి తరలించారన్నారు. అప్పుడు కేసులు పెట్టేందుకు వెళ్లినా కూడా పోలీసులు స్పందించలేదన్నారు. సుమారు వెయ్యి టిప్పర్ల ఖనిజాన్ని ఇక్కడ నుంచి వైసీపీ నాయకులు తరలించుకుపోయారన్నారు. అంతే కాకుండా మైనింగ్ మళ్లీ మొదలుపెడుతామని చెప్పి ప్రజల్ని మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేయగా.. మైనింగ్ ని తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఇతర ప్రాంతాల కంటే ఇక్కడ ఎక్కువగా బంగారం దొరుకుతుందన్నారు. ఇక్కడ మైనింగ్ తిరిగి ప్రారంభిస్తే వందలాది కుటుంబాలకు మేలు జరుగుతుందని.. ఎంతో మంది ఉపాధి లభిస్తుందన్నారు. మా ప్రాంత ప్రజల కల త్వరలోనే సాకారం అవుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

**జొన్నగిరి కంటే ఎక్కువ బంగారం..** మంత్రి కొల్లు రీవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో అపార ఖనిజ సంపద ఉన్నప్పటికీ.. గత



పాలకులు మైనింగ్ వ్యవస్థ ను నిర్వీర్యం చేశారని.. కొన్ని చోట్ల దోపిడీకు పాల్పడ్డారన్నారు. ఉన్న మైనింగ్ లను సరిగా నిర్వహించకపోవడం, ఖనిజాన్ని దోపిడీ చేయడం వంటివి చేశారన్నారు. కొత్త వాటి గురించి అసలు ఆలోచించలేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక.. మైనింగ్ గ్రోత్ 36శాతం పెరిగిందన్నారు. ఇది గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఇటీవల కర్నూలు జిల్లా జొన్నగిరిలో మైనింగ్ ప్రాంభించామన్నారు. అక్కడ రోజుకు ఒక కిలో బంగారం తీస్తున్నారన్నారు. అలాగే ఇప్పుడు రామగిరి ప్రాంతంలో కూడా బంగారం గనులను మళ్లీ తెరిపిస్తామన్నారు. ఇప్పటికే జీఎస్ఐ వారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని.. కేంద్రం కూడా అనుమతి ఇచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 416 ఎకరాల్లో 108 హెక్టార్ల లో మైన్ ఉందన్నారు. జొన్నగిరిలో టన్నుకు ఒక గ్రాము బంగారం వస్తే.. రామగిరిలో టన్నుకు 4గ్రాముల బంగారం లభిస్తుందన్నారు. ఇది క్రమంగా 6.5 గ్రాములకు కూడా చేరుతుందన్నారు. అందుకే చిత్తూరు జిల్లాలో చిగురుగుంట, రామగిరి తో పాటు మూడు ప్రాంతాలను గుర్తించామని.. త్వరలోనే యాక్షన్ పిలుస్తామన్నారు. బ్రిటీష్ కాలం నుంచి 2002వరకు ఇక్కడ మైనింగ్ జరిగింది.. భారత్ మైన్స్ వారు 2001లో ఆపేశారన్నారు. ఇటీవల 2023లో మిషనరీతో పాటు ఇక్కడున్న ఖనిజాన్ని తీసుకెళ్లినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇక్కడ మొత్తం 4లక్షల 60వేల టన్నుల ఖనిజం ఉండాలని అందులో లక్ష టన్నుల వరకు చోరీ అయినట్టు తెలుస్తోందన్నారు. దీనిపై కచ్చితంగా ఎంక్వైరీ జరుగుతుందని.. అది ఎవరు చేసినా చర్యలు మాత్రం తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో ఖనిజాన్వేషణ వేగంగా జరుగుతోందన్నారు. గోల్డ్, మ్యాగ్నటీస్, ?ఐరన్ ఓర్ వంటి ఖనిజాన్ని వెలికి తీసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. దీని వలన రాయల్టీతో పాటు ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఓబుళాపురం ప్రాంతంలో కూడా ఖనిజాన్ని ఎత్తుకెళ్లారన్నారు. ఈ ప్రాంతంలో కూడా త్వరలో మైనింగ్ ప్రారంభిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

# అభివృద్ధికి రథ సారథులు.. మంత్రి వివేక్ వెంకటస్వామి ఎంపీ గడ్డం వంశీ కృష్ణలు

## బండి సదానందం యాదవ్





పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

ఊరు మందమర్రి 24 వ వార్డు పోచమ్మ గుడి దేవాలయంలో గురువారం నాడు బోరు వేసి ఓపెన్ చేయడం జరిగిందని అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ అన్నారు. ఈ పోచమ్మ గుడి దేవాలయంలో వాటర్ ప్రాబ్లం ఉందని ఈ ఊరు మందమర్రి కి చెందిన మహిళలు అక్కలు అందరూ దగ్గరకొచ్చి మా గుడిలో నీళ్లు లేవు నీటి సౌకర్యం లేదని పోచమ్మ గుడి దేవునికి మొక్కినప్పుడు కనీసం నీళ్లు పోద్దాం అంటే చెంబుడు నీళ్లు లేవని వారు చెప్పారు. వెంటనే కార్మిక మంత్రి వివేక్ వెంకట స్వామికి,ఎంపీ యంగ్ డైనమిక్ గడ్డం వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే బోరు వేయడం జరిగిందని. ఈ పోచమ్మ గుడి దేవాలయంలో నీటి సమస్య తీర్చడం జరిగిందని మంత్రి వివేక వెంకట స్వామికి ఎంపీ వంశీకృష్ణకు 24వ వార్డు ప్రజలు సంతోషం తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారని వారన్నారు.

ఇవే కాకుండా మన మందమర్రి పట్టణంలో చేన్నూరు నియోజకవర్గంలో మంత్రి వివేక వెంకట్ స్వామి ఎంతో అభివృద్ధి చేస్తున్నారని వారు చేసిన అభివృద్ధి గతంలో ఎవరు ఏ నాయకుడు కూడా చేయలేదని ప్రతి పట్టణంలో ప్రతి వార్డు వార్డుకు మార్నింగ్ వాక్ తో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఎక్కడికక్కడ వెంటనే అధికారులకు ఫోన్ చేసి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తున్నాడని అలాగే మన ఎంపీ పెద్దపల్లి వంశీకృష్ణ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని రైల్వే బ్రిడ్జిలు గాని ట్రైన్స్ గాని పెద్దపెల్లి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి చేసి చూపిస్తూ నియోజకవర్గంని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాడని తండ్రి కొడుకులు అటు పెద్దపల్లి కి ఎంపీ వంశీకృష్ణ,చెన్నూరు నియోజకవర్గానికి మంత్రి వివేక్ వెంకటస్వామి ఎంతో అభివృద్ధి సేవ చేస్తున్నారని వారు ఈ నియోజకవర్గానికి ఉండడం అదృష్టమని వారి నాయకత్వంలో చెన్నూరు నియోజకవర్గం మందమర్రి, పెద్దపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతున్నాయని ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమలరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడి మల్ల నర్సింగ్, దుర్గం ప్రభాకర్, నాగుల దుర్గయ్య, సత్తన్న తోటరాజు, అందెల రాజన్న, సంజీవ్, విజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, 24 వ వార్డుల ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విలక్షణ నటుడు రంగనాథ్

## జూలై 17.. రంగనాథ్ జయంతి

2లో

# విలక్షణ నటుడు రంగనాథ్

## జూలై 17.. రంగనాథ్ జయంతి



ఒక విలక్షణమైన నటునిగా, హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, కవిగా రచయితగా దర్శకుడిగా తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందారు రంగనాథ్ గా సుపరిచితులయిన తిరుమల సుందర శ్రీరంగనాథ్. అవకాశం చేతులోకి వచ్చీ, సమయాను కూలంగా లేక రెండు సినిమాలలో హీరోగా నటించే అవకాశం కోల్పోవడం, రెండు చిత్రాలలో నటించిన ఇరువురు హీరోలుగా దూసుకు వెళ్ళిన సంఘటనలను రంగనాథ్ పలు సందర్భాలలో వెల్లడించే వారు. రంగనాథ్ కుటుంబంలో ఎవరు సినీ నేపథ్యం ఉన్న వారు కారు. తాతగారి ఇంట్లో ఆయన పెరిగిన వాతావరణం ఆయనను కళాకారుడిగా మారేలా చేసింది. తాతగారి ఇంట్లో అందరూ గాయకులు కావడంతో రంగనాథ్ కూడా ఏదో ఒక కళలో రాణించాలి అనే భావించ గా, చిన్నతనంలో నాటకరంగం వైపు దృష్టి నిలిపి, అనేక నాటకాలలో వివిధ పాత్రలను వేసారు. అక్కడినుంచి సినీరంగం వైపు రావాలనే ఆకాంక్ష మొదలైంది. తల్లి ప్రోత్సాహం కూడా తోడైంది. రంగనాథ్ తల్లి జానకి గాయని కావాలనుకునే వారట. అదే టైమ్‌లో ఎస్.జానకి కూడా గాయని అయ్యారు. కొన్ని కారణాల వల్ల ఆవిడ కోరిక నెరవేరక పోవడంతో కొడుకు అయినా ఆర్టిస్టు కావాలనుకుంది.

దక్షిణాది సినీ రాజధానిగా ఉన్న చెన్నై నగరంలో 1949లో జూలై 17న టి.ఆర్.సుందరరాజన్, జానకీదేవి దంపతులకు జన్మించిన రంగనాథ్, 1969లో బుద్ధిమంతుడు సినిమాతో తొలిసారి వెండితెరపై కనిపించారు. చందన (1974) చిత్రంలో హీరోగా ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఆయన తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నుండి డిగ్రీ చేశారు. రైల్వేశాఖలో టికెట్ కలెక్టర్‌గా కొంతకాలం పనిచేశారు. బాపు తీసిన అందాల రాముడులో రాముని వేషానికి అయాచితంగా , అనూహ్యంగా అవకాశం తలుపు తట్టింది. అదే సమయంలో గిరిబాబు ఆయనను హీరోగా పెట్టి సినిమా తీయాలని అనుకున్నారు. దానిలో నటిస్తున్న సమయాన హీరో అవకాశాలు తప్పిపోయాయి. రెండు సినిమాలు చేజారి పోయాయి. 'ఇద్దరూ ఇద్దరే'లో కృష్ణంరాజు, నటించి పైకొచ్చారు. 'భారతంలో అమ్మాయి'లో మురళీమోహన్ హీరోగా చేసి క్లిక్ అయ్యారని రంగనాథ్ పలు సందర్భాలలో చెపుతుండే వారు. అలా 1969లో బుద్ధిమంతుడు సినిమాతో వెండితెరకు పరిచయమై సుమారు 300 సినిమాలలో నటించాడు. హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ నటుడిగా సినిమా ప్రేక్షకులను మెప్పించారు. మొగుడ్స్ పెళ్లామ్స్ చిత్రానికి దర్శకత్వం వహించారు. కొన్ని టీ.వీ.సీరియళ్లలో కూడా నటించారు.

ఎక్కువగా కుటుంబ కథా చిత్రాల్లో నటించటం ఆయనను మహిళ ప్రేక్షకులకు దగ్గర చేసింది. కానీ సినీ రంగంలో వచ్చిన మార్పులు కారణంగా కెరీర్ స్టార్టింగ్ లోనే ఒడిదుడుకులు వచ్చాయి. దీంతో మరో మార్గం లేక విలన్ గా మారారు. 'గువ్వల జంట' సినిమాతో తొలి సారిగా ప్రతి నాయక పాత్రలో అలరించారు. ఆ తరువాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గాను మెప్పించారు. వెండితెర మీదే కాదు.. బుల్లి తెర మీద కూడా తన నటనతో ఆకట్టుకున్నారు. రంగనాథ్ పౌరాణిక నేపథ్యంతో తెరకెక్కిన భాగవతం సీరియల్ తో పాటు, రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కిన శాంతినివాసం సీరియల్ లోనూ కీలక పాత్రలో నటించారు. రంగనాథ్ నటుడే కాదు మంచి కవి, రచయిత కూడా. వీరు రచించిన కవితా సుదర్శనం, అంతరంగ మథనం, ఈ చీకటి తొలగాలి, పద పరిమళం, అక్షర సాక్ష్యం, రంగనాథ్ కథలు, రంగనాథ్ నడత పుస్తకాలు అచ్చయ్యాయి. సినీరంగంతో అనుబంధాన్ని కొనసాగిస్తున్న ఆయన అర్థాంతరంగా డిసెంబరు 19, 2015 న హైదరాబాదు లోని తన స్వగృహంలో ఆత్మ హత్యకు పాల్పడి లోకాన్ని వదిలి వెళ్లారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

# సోనం వాంగ్చుక్ ప్రాణాలు కాపాడాలి

## నీట్ వైఫల్యంపై కేంద్ర విద్యా మంత్రి రాజీనామా చేయాలంటూ ప్రజాసంఘాల నిరసన ప్రదర్శన

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి



మంచిర్యాల దేశ రాజధాని లో 19 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న సోనం వాంగ్చుకు తో చర్చలు జరిపి కేంద్ర ప్రభుత్వం దీక్షను విరమింపజేయాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం రోజున అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన ప్రదర్శనలో వివిధ ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వైఫల్యం కారణంగానే నీట్ పేపరు లీకయి 21 మంది అమాయక విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి కానీ, బాధ్యతలను సక్రమంగా నిర్వహించని కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. 19 రోజులుగా సోనం వాంగ్చుక్ అమర నిరాహారదీక్ష చేస్తున్నా. కేంద్ర ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్య ధోరణి వహించడం సరైనది కాదని ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ఉద్యమకారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని వారు కోరారు.

గతంలో లోక్ పాల్ బిల్లు కోసం అన్నా హజారే నిరసన దీక్ష చేపట్టినప్పుడు.మన్మోహన్ సింగ్ ప్రభుత్వం దిగివచ్చి ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చిందని వారు గుర్తు చేశారు. నేటి కేంద్ర ప్రభుత్వ పెద్దలు మొండి వైఖరిని అవలంబించడాన్ని దేశ ప్రజలు నిరసిస్తున్నారని దేశానికి విలువైన సేవలు అందించిన శాస్త్రవేత్తగా పర్యావరణవేత్తగా సోనం వాంగ్చుకు దేశ ప్రజలందరికీ ఆప్త బంధువుగా నిలిచాడని వారు పేర్కొన్నారు. సోనం వాంగ్చుకు ప్రాణాలు వెలకట్టలేనివని, తక్షణం ప్రభుత్వ పెద్దలు చర్చలకు సిద్ధం కావాలని వారు కోరారు. ప్రభుత్వ విధానాలపై నిరసన తెలుపుతున్న వారిని దేశద్రోహులని, విదేశీ ఏజెంట్లని నిందించడం మానుకోవాలని హితవు పలికారు. విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావడంతో పాటు యువతకు ఉపాధి కల్పించే దిశలో పాలకులు శ్రద్ధ తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక కన్వీనర్ క్యాతం రవికుమార్, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య,బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, తెలంగాణ జన సమితి నాయకులు ప్రదీప్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు జైపాల్ సింగ్, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ చుంచు రాజ్ కిరణ్, మోతె రామదాసు,శ్రీమన్నారాయణ, బొజ్జ శరత్, సంకె రవి, గోగుల రవీందర్ రెడ్డి, రాధేశ్యాం, వేముల కిరణ్, షబ్బీర్ పాషా, కైలాసం, పడాల శ్రీనివాస్, మధు, జాగిరి రాజేష్, పూరెల్ల నితీష్, అంకం సాగర్, మెరుగు సతీష్, సమ్మయ్య, మహ్మద్ ఇబ్రహీం, కట్ట ప్రకాష్, మిడివెల్లి రాజ్ కుమార్, అడ్వాల లింగమూర్తి,రాజగోపాలాచారి తదితరులు పాల్గొన్నారు.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయాలి..

## సిఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి

ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్



తెలంగాణ రాష్ట్రంలోమూసి వేసిన నిజాం షుగర్ ఫ్యాక్ట రీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది. గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో పాలకుల తప్పుడు విధా నాల కారణంగా పన్నెండు సంవత్సరాల క్రితం బోధన్ (నిజామాబాద్ జిల్లా), ముత్యంపేట(జగిత్యాల జిల్లా), ముంభోజిపల్లి (మెదక్ జిల్లా) లలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీలను మూసి వేసిన కారణంగా చెరుకు రైతులతో పాటు షుగర్ ఫ్యాక్టరీలపై ఆధారపడ్డ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయనీ, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్దరించేందుకు జరుగుతున్న జాప్యాన్ని నివారించి వెంటనే తగు చర్యలు చేపట్టాలని తెలం గాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. మూసివేసిన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరు ద్ధరించాలని కోరుతూ ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్ర, అసెంబ్లీ ముట్టడి వంటి ఆందోళన కార్యక్రమాలను రైతులు చేపట్టినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.

గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను పునరు ద్ధరిస్తామని ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృ త్వంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీని నియమించిందనీ, ఈమేరకు కమిటీ నిజాం షుగర్ ఫ్యాక్టరీలను సందర్శించగా చెరుకు రైతులు, కార్మికుల నుంచి అభిప్రాయాలు, సలహాలను స్వీకరించి సమగ్ర నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిం దనీ పేర్కొన్నారు. ఈమేరకు షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధ రణ సిఫార్సుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు గత పెండింగ్ బకాయిలను చెల్లిం చేందుకు బడ్జెట్ లోరూ.173 కోట్ల రూపాయ లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడంతో చెరుకు రైతుల్లో ఆనందోత్స హాలను కలిగించిందన్నారు. షుగర్ ఫ్యాక్టరీలను పునరు ద్ధరిస్తే చెరుకు పంటను సాగు చేసే రైతులకు గిట్టుబాటు కావడంతో పాటు రవాణా భారం తగ్గి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని ఇచ్చిన వాగ్దానం మేరకు నిజాం షుగర్ ఫ్యాక్ట రీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు జాప్యం చేయకుండా సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

భారత ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో సవరణ కోసం తీసుకువచ్చిన 'సర్ 'లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కాకతీయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మండల నరసింహా రాములు పిలుపునిచ్చారు. వరంగల్ నగరంలో గల రంగశాయిపేటలో ని కురుమ సేవా సంఘం భవనంలో 'సర్ 'ప్రక్రియను ఏర్పాటు చేశారు. ఈ ఈరోజు కాకతీయ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మండల నరసింహా రాములు హాజరై ఓటర్ నమోదు పత్రాన్ని బి ఎల్ ఓ గారికి అందజేశారు.. ఈ సందర్భంగా నరసింహారాములు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో సవరణ కోసం తీసుకువచ్చిన ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఓటు హక్కును పొందాలని అన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును అందించారని నరసింహా రాములు అన్నారు. ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంతం తారా మోహన్ శ్రీరామోజు మొహనాచారి మునుకుంట్ల చంద్రమౌళి షేర్ల మహేందర్ కర్ర కుమార్‌లు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల రావి చెట్టుకి తిరిగి ప్రాణం..

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

ఆర్కెపి సిహెచ్ పి ఆవరణలో 40ఏళ్ల పాటు పెరిగిన రావి చెట్టు నేలకొరిగింది సింగరేణి ఉద్యోగులు ఆ రావి చెట్టును గురువారం కూకటి వేర్లతో చెట్టు మొదటి భాగాన్ని తీసి వేరేచోట పెద్ద గుంతను తవ్వి అందులో మళ్లీ నాటి తిరిగి ప్రాణం పోశారు ఈ భారీ వృక్షాన్ని నాటేందుకు మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ సహకారం అందించినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు ఈ చెట్టును నాటేందుకు సహకరించిన సి హెచ్ పి ఎస్ ఈ చంద్రమౌళి ఫారెస్ట్ అధికారులు నవీన్ పిట్ సెక్రటరీ హరి రామకృష్ణ ఫోర్ మెన్ శ్రీనివాస్ కమిటీ సభ్యులు సిరాజుద్దీన్ సీతారామారావు నరేందర్ చెట్టును నాటడంలో పాల్గొన్నారు



# సైబర్ బాధితులకు భారీ ఊరట..

# నేరగాళ్లు కొట్టేసిన డబ్బు తిరిగి వెనక్కి



(హైదరాబాద్)

సైబర్ మోసాలకు గురై డబ్బు కోల్పోయిన బాధితులకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో శుభవార్త చెప్పింది. పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అధికారిక మెసేజ్ అందుకున్న వారు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. బ్యాంకులు, చట్ట అమలు సంస్థల ధ్రువీకరణ తర్వాత అర్హులైన వారి ఖాతాల్లోకి నేరుగా డబ్బు జమ కానుంది. సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకున్న వారికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) గుడ్‌న్యూస్ చెప్పింది. బాధితులు తమ డబ్బును సులభంగా తిరిగి పొందేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్‌ఎం)ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కొత్త విధానం ద్వారా అర్హులైన బాధితులు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లోనే రీఫండ్ కోసం దరఖాస్తు చేసుకుని.. నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలోకి డబ్బు పొందే అవకాశం కల్పించింది..

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, ఐపీఎస్ అధికారి శిఖా గోయెల్ ఈ వివరాలు వెల్లడించారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఏ) నుంచి రీఫండ్‌కు సంబంధించిన అధికారిక ఎస్ఎంఎస్ లేదా నోటిఫికేషన్ అందుకున్న బాధితులు మాత్రమే ఈ మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ సేవను వినియోగించుకోవచ్చు. బాధితుల అభ్యర్థనను చట్ట అమలు సంస్థలు, సంబంధిత బ్యాంకులు ధృవీకరించిన తర్వాత అర్హత ఉన్న వారి ఖాతాల్లోకి నేరుగా నగదు జమ చేయనున్నారు. దరఖాస్తు విజయవంతంగా నమోదైనట్లు మెసేజ్ వచ్చిన తర్వాత.. ధృవీకరణ పూర్తయ్యాక డబ్బు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఈ సందర్భంగా ప్రజలకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరోసారి అలర్ట్ చేసింది. రీఫండ్ త్వరగా ఇప్పిస్తామని చెప్పే మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించింది. ఓటీపీలు, బ్యాంక్ పాస్‌వర్డ్‌లు, ఏటీఎం వివరాలు లేదా ఇతర గోప్యమైన సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ ఇవ్వొద్దని సూచించింది. రీఫండ్ కోసం ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. అదే సమయంలో సహాయం అవసరమైన బాధితులు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెల్ప్‌డెస్క్‌ను లేదా తమ కేసును దర్యాప్తు చేస్తున్న అధికారిని నేరుగా సంప్రదించాలని సూచించింది.

# నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేడు నిర్మించి ఉన్న ఇండ్లను పేదలకు ఎందుకు ఇవ్వడం లేదు..

## సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూటి ప్రశ్న



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు ఇవ్వడం కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఇవ్వడం లేదని విమర్శించిన కాంగ్రెస్, నిర్మించి ఉన్న ఆ డబుల్ బెడ్ రూం ఇండ్లను అధికారం లో ఉండి కూడా పేదలకు ఎందుకు ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ సూటి ప్రశ్న వేశారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో తీగలగుట్టపల్లి లో నిర్మించి ఉన్న ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టూ ఉన్న చెట్లను తొలగించి,గడ్డిని, చెత్తను తీసివేయడానికి,ఇండ్ల చుట్టూ అంతా చదను చేసి ఆక్రమించుకోవడానికి అర్హులైన పేదలను వెంట తీసుకెళ్లి ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.ఇండ్లలల్లోకి చొచుకెళ్లుతున్న సిపిఐ నేతలను,పేదలను పోలీసులు అరెస్ట్ చేసి కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ పాలకులు ఎవరైనా ప్రజా సంక్షేమం కోసం పనిచేసే క్రమంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు సొంతింటి కలను నిజంచేసేందుకు ప్రజల సొమ్ముతో తీగలగుట్టపల్లి ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని,అవి నిర్మించి ఏండ్లు గడుస్తున్నా పేదలకు మాత్రం కేటాయించ లేదని, ఆ ఇండ్లను పేదలకు ఇవ్వాలని గతంలో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాడిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏండ్లు గడుస్తున్నా నేటికి ఆ ఇండ్లు పేదలకు కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏముందో అర్థం కావడం లేదని,స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అని చూస్తున్నారా లేక పేదలకు ఇస్తే మాకేమస్తదని ఆలోచిస్తున్నారా? ఇప్పటికైనా రాజకీయ లబ్ధి కోసం ఆలోచించకుండా పేదలకు ఇస్తే వారు సంతోస్తారని శ్రీనివాస్ అన్నారు. చింతకుంటలో కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఉన్నాయని వాటిని అర్హులైన పేదలకు పంపిణీ చేయలేదని, నిర్మించిన ఇండ్లు నిరుపయోగంగా ఉండడంతో అవి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా మారుతున్నాయని, తీగలగుట్టపల్లి అయితే ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మద్యం బాటిళ్లు, పేకాట కార్డులు ఉన్నాయని పేదలకు చెందాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేకాటకు, మద్యం సేవించడానికి, క్షుద్ర పూజలకు నిలయాలుగా మారాయని, ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వెచ్చించి ఇండ్లను నిర్మిస్తే,ప్రభుత్వం ఆ ఇండ్లను అసాంఘిక శక్తుల చేతుల్లో పెట్టినట్లుగా ఉందని,అసాంఘిక కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి ప్రభుత్వమే అనుమతించినట్లుగా ఉందని శ్రీనివాస్ విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తీగలగుట్ట పల్లిలో,చింతకుంట లో నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పెండలందరికీ పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పేదలచే ఆక్రమించడానికి వెనకడుగు వేయమని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బిర్ల పద్మ, కొట్టె అంజలి, సిపిఐ శాఖ కార్యదర్శులు చెంచల మురళి,కసిబొజుల సంతోష్ చారి,కాల్వ శ్రీనివాస్ యాదవ్, అల్లేపు రాజు, ఓర్సు కొమురయ్య,నాయకులు మ్యాకల రమ్య,బీర్ల స్వాతి,రజిత,రమ,లక్ష్మీ,మల్లిక,ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొటీన్ లోపం ఆరోగ్యానికి ఎంత హానికరమో తెలుసా..?



ప్రొటీన్ అనేది అత్యంత ముఖ్యమైన స్థూల పోషకం. ప్రొటీన్ కేవలం కండరాల నిర్మాణానికి మాత్రమే తోడ్పడదు. శరీరంలోని ప్రతి కణం, కణజాలం, అవయవాల పనితీరుకు అవసరం. హార్మోన్లు, ఎంజైమ్‌లు, రోగనిరోధక కణాలు, రవాణా ప్రొటీన్ల ఉత్పత్తిలో ప్రొటీన్ కీలకపాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో మనం తగినంత ప్రొటీన్ తీసుకోనప్పుడు మన శరీరం వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**కండరాల బలహీనత:** ఈ కండరాల బలహీనత అనేది ప్రొటీన్ లోపానికి అత్యంత స్పష్టమైన సంకేతం. శరీరానికి తగినంత ప్రొటీన్ అందనప్పుడు అది తన కండర కణజాలాలను విచ్ఛిన్నం చేసి అవసరమైన అమైనోఆమ్లాలను పొందుతుంది. దీనివల్ల కండరాల బలం తగ్గి.. బలహీనత, అలసట, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది లాంటి సమస్యలు కలుగుతాయి. వ్యాయామం చేసినా కండరాలు పెరగకపోవడాన్ని, క్షీణించడాన్ని గమనించవచ్చు.

**రోగనిరోధక వ్యవస్థ బలహీనం:** మన రోగనిరోధక వ్యవస్థలోని కణాలు, ముఖ్యంగా యాంటీబాడీస్ ప్రొటీన్‌తో తయారవుతాయి. కాబట్టి ప్రొటీన్ లోపం రోగనిరోధక శక్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దానివల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ తదితర వ్యాధులకు గురవుతుంది. కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టడం, తరచుగా అనారోగ్యాల బారిన పడటం లాంటివి సంభవిస్తాయి.

**జుట్టు సమస్యలు:** జుట్టు ప్రధానంగా ప్రొటీన్ (కెరాటిన్) తో తయారవుతుంది. ప్రొటీన్ లోపంవల్ల జుట్టు సన్నబడటం, పొడిబారడం, బలహీనపడటం,విపరీతంగా రాలిపోవడంలాంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు జుట్టు రంగు కూడా మారపోయే అవకాశం ఉంది.

**చర్మ సమస్యలు:** ప్రొటీన్ లోపం చర్మ సమస్యలకు కూడా దారితీస్తుంది. కొల్లాజెన్, ఎలాస్టిన్ అనే ప్రొటీన్లు చర్మం స్థితిస్థాపకతకు, ఆరోగ్యానికి అవసరం. ఈ కొల్లాజెన్, ఎలాస్టిన్ లోపంతో చర్మ సంబంధ సమస్యలు వస్తాయి. చర్మం పొడిగా, పొలుసులుగా మారుతుంది. అదేవిధంగా చర్మంపై పగుళ్లు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

**గోర్లు పెలుసుబారడం:** చేతుల, కాళ్ల గోర్ల ఆరోగ్యానికి కూడా ప్రొటీన్ దోహదపడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల గోర్లు పెలుసు గామారడం, సులభంగా విరిగిపోవడం, గోర్లపై గీతలు ఏర్పడటం లాంటి సమస్యలు వస్తాయి.

**ఎడీమా (వాపు):** ఎడీమా శరీరంలో ద్రవ సమతుల్యత లోపంవల్ల వస్తుంది. ప్రొటీన్‌లు రక్తంలో ప్లాస్మా ఆంకోటిక్ పీడనాన్ని నిర్వహించడంలో సాయపడతాయి. ఈ పీడనం రక్తనాళాల నుంచి కణజాలంలోకి ద్రవం లీక్ అవ్వకుండా నిరోధిస్తుంది. ప్రొటీన్ లోపంవల్ల ఈ పీడనం తగ్గుతుంది. ఫలితంగా ద్రవం కణజాలాలలో పేరుకుపోయి కాళ్లు, చీలమండలు, పాదాలు, చేతుల్లో వాపు వస్తుంది.

**బలహీన ఎముకలు:** ప్రొటీన్ ఎముకల ఆరోగ్యంలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది. ఇది కాల్షియం శోషణ, ఎముకల సాంద్రతకు సాయపడుతుంది. తగినంత ప్రొటీన్ లేకపోతే ఎముకలు బలహీనపడి వాటిలో పగుళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది.


**బరువు పెరగడం:** ప్రొటీన్ శరీరానికి సంతృప్తిని పెంచుతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. ప్రొటీన్ తక్కువగా ఉండే ఆహారం తీసుకున్నప్పుడు ఆకలి ఎక్కువగా ఉంటుంది. దాంతో అతిగా తింటాం. ఫలితంగా బరువు పెరిగే అవకాశం ఉంది.

**శక్తి హీనత:** ప్రొటీన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. హిమోగ్లోబిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల రక్తహీనత ఏర్పడి తీవ్రమైన అలసట, బలహీనత, తల తిరగడం లాంటి సమస్యలు సంభవిస్తాయి.

**ఎంత ప్రొటీన్ అవసరం..?:** ఒక సాధారణ ఆరోగ్యవంతుడైన వ్యక్తికి ప్రతి కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ అవసరం. అయితే నిత్యం వ్యాయామం చేసేవారికి, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు, వృద్ధులకు, కొన్ని అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి ప్రొటీన్ అవసరం కొంత ఎక్కువగా ఉంటుంది.


**ప్రొటీన్ రిచ్ ఫుడ్స్:** మాంసం, చేపలు, గుడ్లు, పాలు, పెరుగు, చీజ్, పప్పులు, బీన్స్, చిక్కుళ్ళు, కాయధాన్యాలు, గింజలు లాంటి వాటిలో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

# గుండె బలహీన పడిందనేందుకు ప్రధాన సంకేతాలు



హృద్రోగ లక్షణాలంటే మనకు సాధారణంగా ఛాతిలో నొప్పే గుర్తుకు వస్తుంది. అయితే, ఆహారం అరగకపోవడం, దగ్గు, గాయాలు వంటివి కూడా ఛాతి నొప్పికి కారణంగా కావచ్చు. ఇక గుండె బలహీన పడిందనేందుకు ఇతర అనేక లక్షణాలు కూడా ఉన్నాయి. మరి అవేంటో ఈ కథనంలో తెలుసుకుందాం. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయంటే అనుమానించాల్సిందే. గుండెకు రక్తప్రసరణ తగ్గినప్పుడు ఊపిరితిత్తుల్లో నీరు పేరుకుంటుంది. ఇలాంటప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వస్తాయి. తగినంత రెస్టు తీసుకున్నా కూడా నీరసం వదలట్లేదంటే గుండె బలహీనపడిందని అర్థం. గుండె ద్వారా కండరాలు, ఇతర శరీర భాగాలకు ఆక్సిజనేటెడ్ రక్తం తగినంతగా సరఫరా కాకపోతే ఇలాంటి పరిస్థితి తలెత్తుతుంది. మెట్లు ఎక్కాలన్నా, బరువైన వస్తువులు మోసుకెళ్లాలన్నా ఇబ్బందులు ఎదురవుతాయి. ఎంత రెస్టు తీసుకున్నా నిత్యం నీరసం వేధిస్తోందంటే వెంటనే అప్రమత్తం కావాలని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో రక్తప్రసరణ సజావుగా సాగాలంటే గుండె ఆరోగ్యంగా ఉండాలి. గుండె బలహీనపడ్డ సందర్భాల్లో రక్తాన్ని ఇతర భాగాలకు పూర్తిస్థాయిలో పంప్ చేయలేదు. దీంతో, శరీర భాగాల్లో పలు చోట్ల నీరు (ఫ్లూయిడ్స్) పేరుకుంటుంది. దీన్ని వైద్య పరిభాషలో ఎడిమా అని అంటారు. కాళ్లు, మడమల్లో వాపునకు ఎడిమానే కారణం. ఒకే చోట కదలకుండా కూర్చొంటే ఈ వాపు మరింత ఎక్కువ అవుతుంది. ఎడిమా ఉన్నప్పుడు ఒక్కోసారి దిగువ శరీర భాగం మొత్తం బరువుగా అనిపిస్తుంది. గుండె చలనంలో మార్పులపై నిత్యం దృష్టి పెట్టిఉంచాలి. గుండెఆరోగ్యానికిఇది ప్రధాన సంకేతం. గుండె చలనంలో అసాధారణ మార్పులు (ఎరిథ్మియా), దడ ఎక్కువ గా వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. గుండె బలహీనప డ్డప్పుడు మెదడుకు కూడా రక్త సరఫరా తగ్గుతుంది. ఫలితంగా తలతిరగటం, స్పృహతప్పడం, నిత్యం మత్తుగా ఉండటం వంటి సమస్యలు మొదలవుతాయి. కాస్త శ్రమ పడ్డా కూడా శరీరం వణుకుతున్నట్టు అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే గుండె బలహీనపడుతున్నట్టుగా భావించాలని నిపుణులు చెబుతున్నారు. ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# థైరాయిడ్‌ను నిర్లక్ష్యం చేయొద్దు



నేటి రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో థైరాయిడ్ ప్రధానమైంది. ఇది చాలా సున్నితమైన సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే అనేక కాంప్లికేషన్స్ ఎదురవుతాయి. అందుకే ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. థైరాయిడ్ ఉన్నట్లుగా తెలిసిన తర్వాత డాక్టరు సూచనలు పాటించటం ముఖ్యం. మందుల వాడకం, తినే ఆహారం విషయంలోనూ కొన్ని జాగ్రత్తలు పాటించటం అత్యుత్తమం. అందుకే ఒత్తిడులకు దూరంగా ఉంటూ ప్రతిరోజూ కొంత సమయమైనా వ్యాయామానికి కేటాయించాలి. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. థైరాయిడ్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

శరీర జీవక్రియలన్నీ సక్రమంగా జరగాలంటే థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పని చేయాలి. థైరాయిడ్ గ్రంథి నుంచి విడుదలైన హార్మోన్లు రక్తప్రవాహంలో కలిసి చాలా కీలకమైన జీవక్రియలను నిర్వహిస్తుంటాయి. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ%ొ% ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. శరీరం శక్తిని వినియోగించుకునేందుకు, వెచ్చగా ఉండేందుకు, మెదడు, గుండె, కండరాలు, ఇతర అవయవాలు సక్రమంగా పని చేసేందుకు అవసరమైన హార్మోన్లను ఈ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. నిశ్చల జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, అయోడిన్ లోపం, ఆటో ఇమ్యూనిటీ కారణంగా థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. థైరాయిడ్ సమస్య ఉంటే.. జీవక్రియలు సజావుగా జరగడానికి సరిపడ థైరాక్సిన్ హార్మోన్‌ను థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేయలేదు. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి.


శరీర విధులపై ప్రభావం: థైరాయిడ్ గ్రంథి మెడ మధ్య స్వరపేటిక క్రింద భాగాన, కాలర్ ఎముక పైన సీతాకోక చిలుకను పోలిన ఆకారంలో ఉంటుంది. శరీరం పనితీరుకు అవసరమైన హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ గ్రంథి ద్వారా స్రవించే హార్మోన్ల కారణంగానే మానవ శరీరంలో జీవక్రియలు, అభివృద్ధి సక్రమంగా జరుగుతాయి. థైరాయిడ్ గ్రంథిలో ఏదైనా సమస్య ఏర్పడితే అది మొత్తం శరీర విధులను ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ వ్యాధి ఒక దీర్ఘ కాలిక సమస్య. ఈ వ్యాధితో బాధపడే వారు అనేక ఆరోగ్య సమస్యలను (హృదయ స్పందన రేటు, మానసిక స్థితి, శరీరంలో శక్తి స్థాయిలు, జీవక్రియలు, ఎముకల ఆరోగ్యం, గర్భధారణ, శరీర ఉష్ణోగ్రత, కొవ్వు నియంత్రణ) ఎదుర్కోవాల్సి ఉంటుంది. థైరాయిడ్ వ్యాధి అనేది లింగం, వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా రావొచ్చు. అయితే ఈ సమస్య మగవారి కంటే ఆడవారిలోనే దాదాపు రెండింతలు ఎక్కువగా కనిపిస్తుంది.

డిఎస్‌హెచ్‌తో నిర్ధారణ: థైరాయిడ్ గ్రంథి ముఖ్యంగా రెండు ప్రధాన హార్మోన్లను థైరాక్సిన్ (టి-4), ట్రైయోడోథైరోనిన్ (టి-3)ని తయారు చేస్తుంది. టి 3, టి 4 హార్మోన్లు అనేవి మన శరీరంలోని అవయవాల జీవక్రియలకు సంబంధించిన హార్మోన్లు. ఈ హార్మోన్లు శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తాయి. టి3, టి 4 తయారీకి టిఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్) అనేది అవసరం. ఎప్పుడైతే శరీరంలో టి 3, టి 4 తగ్గుతాయో, అప్పుడు వీటి ఉత్పత్తిని పెంచడానికి టిఎస్‌హెచ్ విడుదల అవుతుంది. ముఖ్యంగా థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్థాయిని తెలుసుకోవడానికి టిఎస్‌హెచ్ పరీక్ష నిర్వహిస్తారు. టిఎస్‌హెచ్ సాధారణ స్థాయి పిఐయు/ ఎంల్ 0.35-5.50 సిఎల్ఐఎ వరకూ టిఎస్‌హెచ్ ఉంటుంది. 5.5 దాటితే టిఎస్‌హెచ్ స్థాయిని హైపోథైరాయిడ్‌గా పరిగణిస్తారు. అదేవిధంగా టిఎస్‌హెచ్ స్థాయి 0.4 ఎం యు/ ఎల్‌కంటే తక్కువగా ఉంటే హైపర్ థైరాయిడ్‌గా పరిగణిస్తారు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి: శరీరంలో థైరాయిడ్ హార్మోన్ అధికంగా ఉత్పత్తి అయినప్పుడు 'హైపర్ థైరాయిడిజం', అదేవిధంగా థైరాయిడ్ హార్మోన్ తక్కువ పరిమాణంలో ఉత్పత్తి అయినప్పుడు 'హైపోథైరాయిడిజం' సమస్యల భారిన పడతారు.

డాక్టర్‌ను సంప్రదించటం మేలు: థైరాయిడ్ గ్రంథిలో వాపు లేదా అసౌకర్యంగా ఉన్నట్లు అయితే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ఒకవేళ రక్త పరీక్షలో బాగున్నప్పటికీ గొంతు ముందు భాగంలో గడ్డ లాగా, లేక వాపు లాగా ఉంటే, నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా మేరకు వెంటనే గొంతు స్కాన్ చేయించడం వంటివి చేయాలి. అవసరమైతే ఆ వాపుకు (ఎఫ్ఎన్ఎసి) పరీక్ష వంటివి కూడా తప్పక చేయించాలి. కుటుంబంలో గాయిటర్ లాంటి థైరాయిడ్ జబ్బు ఉన్నవాళ్లు అతిగా ఫ్రైడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, సోయా ఉత్పత్తి ఆహారం, క్యాబేజీ తినడం వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. తగినంతగా అయోడిన్, థైరాయిడ్ హార్మోన్‌ను కలిగి ఉండడం (థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా ఉత్పత్తి కావడానికి అయోడిన్ ఎంతో అవసరం. ఆహారంలో అయోడిన్ తగినంత లేకపోతే థైరాయిడ్ హార్మోన్ అనేది అవసరమైనంత విడుదల కాదు, దీంతో థైరాయిడ్ గ్లాండ్ కూడా వాపుకు గురవుతుంది). థైరాయిడ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది కావున ప్రొటీన్స్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. థైరాయిడ్ సమస్య ఉన్న వారు శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి. డాక్టర్ సూచనల మేరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఒత్తిడి, ఆందోళనలను అదుపులో ఉంచుకోవాలి. వైద్యులు సిఫారసు చేసిన ట్యాబ్లెట్లను ప్రతి రోజూ క్రమం తప్పకుండా వేసుకోవాలి. థైరాయిడ్ టాబ్లెట్ వేసుకున్నాక ఇతర టాబ్లెట్స్ వేసుకోకూడదు. థైరాయిడ్ టాబ్లెట్లకు ఎండ తగలడం వలన కూడా వాటి ప్రభావం తగ్గిపోగలదు. కాబట్టి వాటిని ఎండ తగలని స్థలంలో పెట్టుకోవాలి.

# ఆశాదీపం



రామాపురం అనే చిన్న పల్లెటూరిలో, కష్టపడి పనిచేసే రాముడు అనే రైతు ఉన్నాడు. అతని ఊరికి నీటి సమస్య ఉంది. అక్కడి పంట నేలంతా వర్షాలు సరిగా కురవక, ఎండిపోయి బీటలు వారేది. పొలాలు పచ్చబడక, రైతులు కన్నీరు పెట్టేవారు. రాముడికి శుభోద్ అనే పదేళ్ల కొడుకు ఉన్నాడు. శుభోద్ చిన్నవాడే అయినా, ఊరి కష్టాన్ని అర్థం చేసుకునేంత సున్నితమైన మనసున్నవాడు. వర్షం పడినప్పుడల్లా, ఇంటి పైకప్పుల నుంచి కారిపోయే నీటిని చూసి, 'అయ్యో, ఇంత నీరు వృథాగా పోతోందే!' అని బాధపడేవాడు. ఒక రోజు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. తన పెంకుటింటి పైనుండి నీరు పెద్ద ధారల్లా కిందకు దూకుతోంది. శుభోద్ ఆ ధారను చూస్తూ ఉండగా, మెరుపులాంటి ఆలోచన ఒకటి అతని మదిలో మెరిసింది. వెంటనే తండ్రి దగ్గరికి వెళ్లి 'నాన్నా! మన ఇంటి పైకప్పు మీద పడే వర్షపు నీటిని ఒక గుంట తవ్వి అందులో నిల్వ పెట్టుకుంటే బాగుంటుంది కదా?' అని చెప్పాడు. మరుసటి రోజే, తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి పని మొదలుపెట్టారు. ఇంటి పక్కన పెద్ద గుంట తవ్వారు. నీటిని గుంటలోకి మళ్ళించడానికి కొన్ని పాత పైపులను, పెంకులను ఉపయోగించి ఒక చిన్న కాలువను నిర్మించారు. ఆ రోజు రాత్రే మళ్ళీ భారీ వర్షం కురిసింది. తెల్లారి ఉదయం లేచి చూస్తే, వారి శ్రమకు తగ్గ ఫలితం కనిపించింది. గుంట వర్షపు నీటితో నిండి, ఉంది. ఈ విషయం క్రమంగా ఊరంతా పాకింది. శుభోద్ ఆలోచనను విని గ్రామస్తులు ఆశ్చర్య పోయారు. ప్రతి ఇంట్లోనూ గుంటలు తవ్వి, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం మొదలుపెట్టారు. కొద్ది కాలంలోనే రామాపురం నీటి సమస్య నుంచి పూర్తిగా బయటపడింది. ఎండిన పొలాలు పచ్చ బడ్డాయి, రైతుల ముఖాల్లో చిరునవ్వులు వికసిం చాయి. శుభోద్ చిన్న ఆలోచన రామపురం ప్రజల జీవితాలలో కొత్త వెలుగు నింపింది.

# గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత ఆధ్వర్యంలో ధర్మపురి, గొల్లపెల్లి మండలంలోని, అబ్బాపూర్ గ్రామాల్లో భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు ( గ్రామ సభ) నిర్వహించారు.

ఈ సందర్భంగా భూమి రీ- సర్వే చేయుటలో చట్టం పరిదిలో వున్నా Survey and Boundary Act, 1923 గురించి మరియు సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి ఇట్టి గ్రామ సభలో గ్రామ రైతులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి, గొల్లపెల్లి తహసీల్దార్ లు శ్రీనివాస్, మాజీద్, సంబంధిత సిబ్బంది, మరియు




ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ మాజి సర్పంచ్ పురంశెట్టి వెంకటేశం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురంశెట్టి గౌతమ్ రాజ్ మరియు సర్పంచ్ గ్రామ పాలకవర్గం గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జల ప్రతిజ్ఞ కార్యక్రమం వర్షం నీటిని సంరక్షిద్దాం : మున్సిపల్ కమిషనర్



(డి సుధాకర్, ప్రత్యక్షసాక్షి మెట్‌పల్లి టౌన్)

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి గురువారం జె ఎస్జెబి 3.0 ఆధ్వర్యంలోని క్యాచ్ ది రైన్ ప్రచారం జల ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగంగా సిడిఎంఏ అధికారిహూహూఆదేశాల మేరకు జలసంచెయ్ జన భాగీ దారి జే ఎస్జెబిహూహూ3.0 లో భాగంగా నిర్వహిస్తున్న క్యాచ్ ది రైన్ ప్రచార కార్యక్రమంలో వర్షపు నీరు సంరక్షణ గుంతల రైన్వాటర్ హార్వెస్టింగ్ ఫిట్స్‌హూహూపై అవగాహన కార్యక్రమం మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌హూహూడి శ్రీనివాస్ గౌడ్‌హూహూఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్‌హూహూమాట్లాడుతూ ప్రతి వర్షపు నీటి బొట్టును సంరక్షించడం భూగర్భ జలాలను కాపాడడం అలాగే స్థిరమైన భవిష్యత్తు కోసం వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసి వినియోగించడం ప్రాముఖ్యతను వివరించారు ఈరోజు వర్షం నీటిని సంరక్షిద్దాం రేపటి నీటి భద్రతను కాపాడుకుందాం అనే నినాదంతో ప్రజలందరూ ముందుకు వెళ్లాలని ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు చేస్తే భూగర్భ జలాలు పెరిగి నీటి సమస్య ఉండదని తెలిపారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ,విష్ణు ముజీబ్ నాయకులు అరిసె మురళి ఆర్పీలు శోభ సరోజ మహిళా సంఘాలుహూహూపాల్గొన్నారు.

# భూభారతి రీ-సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రీ-సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని తమ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పిలుపునిచ్చారు. ల్యాగలమర్రి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలుకతుర్తి రవి అధ్యక్షతన నిర్వహించిన భూభారతి రీ-సర్వే గ్రామసభకు తహసీల్దార్ నిజాముద్దీన్ గారితో కలిసి బుర్ర రాములు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన భూభారతి కార్యక్రమానికి రైతులు పూర్తి సహకారం అందించి, రీ-సర్వే ద్వారా తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. అదేవిధంగా తహసీల్దార్ నిజాముద్దీన్ గారిని గ్రామాల్లో భూ రీ-సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా



నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ భూములను శాస్త్రీయంగా సర్వే చేయడం వల్ల రైతులందరికీ న్యాయం జరుగుతుందని, భూ వివాదాలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ తనూజా రాణి, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి పట్టణంలో 13 వార్డులో ఉన్న శ్మశాన వాటిక బోరుబావి నిర్మాణానికి భూమిపూజ..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోని 13వ వార్డు శ్మశాన వాటికలో గురువారం మౌలిక వసతుల కల్పనలో భాగంగా గురువారం బోరుబావి నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను అధికారికంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డుల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికిహూహూముఖ్యంగా శ్మశాన వాటికల్లో నీటి వసతి కల్పనకు మున్సిపాలిటీ తరపున ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు..

ఇట్టి కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ దొణికెల శిరీష నవీన్ 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ ఏ ఈ మున్సిపల్ సానిటరీ జవాన్ ముజీబ్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ మెంబర్ గజం లక్ష్మీ రవి తొమ్మిది సంఘాలఅధ్యక్షులు మున్సిపల్అధికారులు సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వార్డన్‌లు విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలి

## ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మిరెడ్డి



(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి అనంతపురం)

వార్డన్లు వసతి గృహాలలోని విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. గురువారం, ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని మరియు ప్రభుత్వ బాలికల వసతి గృహము కళ్యాణదుర్గం నెంబర్-2 ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.

వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వసతి గృహాలలో టాయిలెట్లు, బాత్రూంలను ప్రతిరోజూ శుభ్రపరిచి పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలని మరియు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ... ప్రతి విద్యార్థిని నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదువులో ప్రతిభ కనబరచాలని విద్యార్థినిలకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ శోభారాణి, ఐసిడిఎస్ పిడి సాహిదా బేగం, పౌరసరఫరాల డిఎం రమేష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రాజేశ్వరమ్మ, బీసీ వెల్ఫేర్ డిడి కుశుబు కొఠారి, ఫుడ్ సేఫ్టీ అధికారి తస్లీమ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ హయాంలోనే ఓరుగల్లు అభివృద్ధి..

## మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హైదరాబాద్ తర్వాత వరంగల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదే అని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమ కొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, నన్నపనేని నరేందర్ లతో కలిసి గురువారం విలేక రుల సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మామునూరు ఎయిర్‌పోర్టు నిజాం కాలంలో నిర్మించబడిందనీ,దాని అభి వృద్ధి కోసం మాజీ మంత్రి కేటీఆర్ అనేకసార్లు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి ఉడాన్ పథకం సమయంలో నిరంతరం చర్చలు జరిపిన ఘటనలు అనేకం ఉన్నాయనీ గుర్తు చేశారు.ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిఎంఆర్ సంస్థతో చర్చించి ముందుకు తీసుకెళ్లారనీ,1.8 కి.మీ రన్‌వేను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 3.8 కి.మీగా విస్తరించేందుకు రైతులను ఒప్పించి భూసేకరణ చేపట్టామని తెలిపారు.అధికా రంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన పోరాడ తామని స్పష్టం చేశారు. అనం తరం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ఢిల్లీ వెళ్లినా తెలంగాణకు పెద్దగా ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఉద్యోగ నోటిఫికే షన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహిం చామని,ఎన్నికల కోడ్ కారణం గా నియామకాలు నిలిచిపో యాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయి నా, కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని అన్నారు.కోచ్ ఫ్యాక్టరీ కోసం రూ.500 కోట్లతో భూసేకరణ చేపట్టామని తెలి పారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకోవడం సరికాదన్నారు.భారతదేశాన్ని ఎక్కువకాలం పాలించిన కాంగ్రెస్ మామునూరు ఎయిర్ పోర్టును ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి టీడీపీకి ప్రతిరూపమని, నాయిని రాజేందర్ రెడ్డి రేవంత్‌కు ప్రతిరూపమని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే

నన్నపనేని నరేందర్ మాట్లాడు తూ,మామునూరు ఎయిర్ పోర్ట్ పై, ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు ఊరుకోరనీ, కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటికైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ను అమలు చేయాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ సయ్యద్ మసూద్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు పెగడపల్లి శ్రీధర్, నార్లగిరి రమేష్, ఎల్లావుల లలిత యాదవ్, రామ్మూర్తి, జనార్దన్ గౌడ్, రజిని మరియు తదితరులు పాల్గొన్నారు

# అయితిపల్లిలో మంత్రి వర్యుల సహకారంతో మంచినీటి బోరుబావి వేసి పంపు సెట్టు బిగింపు..

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం అయితిపల్లి గ్రామంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో 5వ వార్డులో కొన్ని సంవత్సరాల నుండి మంచినీటి సమస్యను మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారం కోసం 200000/-(రెండు లక్షల రూపాయలు) కేటాయించి బోరుబావి త్రవించి పంపు సెట్టు బిగించి వార్డు ప్రజల దాహార్తి తీర్చడానికి కృషిచేసినందుకు మంత్రివర్యులకు వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల అంజమ్మ - మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి మంజుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కడారి తిరుపతి, నాయకులు పుసాల తిరుపతి, తడగొండ రాజు, మూల రాంరెడ్డి, తడగొండ తిరుపతి, పలుమారు ఆంజనేయులు, బొమ్మగోని జితేందర్, వీణ రజాక్,బొజ్జం భూమయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు..



# ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన జివిఆర్

ఎమ్.లక్ష్మీ - ప్రత్యక్ష సాక్షి (కూకట్ పల్లి)

స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా 249 కూకట్పల్లి డివిజన్, గాయత్రీనగర్ కమ్యూనిటీ హాల్లో బి.ఎల్.ఓ ల పనితీరును పరిశీలించిన జి.హెచ్.ఎమ్.సి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆయనతో పాటు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జి. వి. ఆర్) పాల్గొన్నారు. ప్రశాంత్ నగర్ డివిజన్ ఏవీబీ పురం లో బి.ఎల్.ఓ లను కలిసి ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన గొట్టిముక్కల వెంకటేశ్వర రావు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, ప్రశాంత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చందర్ రావు,



కూకట్పల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు మేకల రమేష్, ఆర్.వాసు, ఫాల్గుణ రావు సతీష్ స్థానికులు పాల్గొన్నారు.

# నా పిల్లల్ని నన్ను కాపాడండి.. ప్రెస్‌మీట్‌లో మహిళ రోదన..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణం నా పేరు ఎన్. స్వరూప రాణి నాకు పెళ్లయింది.సంవత్సరంలోపే నా భర్త చనిపోయిండు నాకు ఒక బాబు ఉన్నాడు. మా అమ్మ వాళ్లతో బాబును పట్టుకొని ఇంట్లో ఉంటూ పేదలకు ఆరోగ్యశ్రీ సంస్థలో జాబ్ చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నాను. చీకటి శ్రీశైలం,భోగె చంద్రమౌళి, సతీష్, నన్ను చాలా కృంగదీస్తూ మానసికంగా శారీరకంగా ఇబ్బందులు పెడుతున్నారు. చీకటి శ్రీశైలం పరిచయమై మాయమాటలు చెప్పి దొక చేస్తున్నాడు. నీతో సహజీవనం చేస్తున్నాను పెళ్లి చేసుకోలేదని చెప్పి నన్ను దౌర్జన్యం చేస్తున్నాడు ఆయన వల్ల నాకు మూడు అబారిషన్లు చేయించాడు నీతోటి సహజీవనం చేస్తున్నాను నిన్ను పెళ్లి చేసుకోలేదని అన్ని రకాల శారీరకంగా నన్ను వాడుకున్నాడు. అతని వల్ల ఇద్దరు పిల్లలు పుట్టారు. ఇప్పుడు ఎవరికి పుట్టారో అని నన్ను వేధిస్తున్నాడు. అతని బావ తమ్ముడు మహిళ మండలి వాళ్లు వచ్చి నన్ను బెదిరిస్తున్నారు.

ఇతని గురించి తెలియక మోసపోయాను.ఇతనికి అంతకుముందే ఇద్దరితోటి పెళ్లయిన సంగతి నాకు తెలియదు. నాపై దౌర్జన్యం చేస్తూ నా ఇంట్లో చొరబడి బట్టలు బుక్స్ ట్రాక్స్ మంచాలు ఫ్యాన్లు ఐదు తులాల బంగారం తీసుకెళ్లాడు. ఇతని దౌర్జన్యం భరించలేక మందమర్రి పోలీస్ స్టేషన్లో కేసు ఫైల్ చేశాను. ఈనెల 6 తారీకు నాడు కేసు నమోదు చేశాను. పిల్లలను పట్టుకుని బతుకుతున్నాను. నా పిల్లలు కాదంటున్నాడు. అందరితోటి అక్రమ సంబంధం పెట్టుకుంటున్నావు అని చెప్పి వేధిస్తున్నాడు. పోలీసులు కూడా కేసు నమోదు చేసిన పట్టించుకోవట్లేదు. ఈనెల 22 తారీకున అడ్వకేట్ తో కోర్టులో డైవర్షన్ ఉన్నది. నా బ్రతుకు నేను బతుకుతాను నన్ను బ్రతకనివ్వట్లేదు నన్ను చంపుతానాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. అతని నుండి వాళ్ళ కుటుంబ సభ్యుల నుండి నాకు నా పిల్లలకు రక్షణ ప్రొటెక్షన్ కావాలని పోలీసులకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. పోలీసులు అతని చెర నుండి నన్ను నా పిల్లల్ని కాపాడాలని అతనితో నాకు ప్రాణ భయం ఉందని తెలియజేస్తున్నాను. ప్రెస్ మీడియాతో ఆమె కంటతడి పెట్టుకున్నారు.

# మంచరామిలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీ ఎస్)లో బెస్ట్ రన్నర్ సంస్థ సహకారం తో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. గ్రామసర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించి, ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. బెస్ట్ రన్నర్స్ సంస్థ అందించిన



సహకారాన్నిఅభినందించరు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రాజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com